..టీడీపీలోనే ఉన్నారా?

▶ మొదటిపేజీ తరువాయి...

కప్పుతున్న సన్నాసి ఎవరని మండిపడ్డారు. పార్టీలో చేర్చుకోవడం ఎందుకు? ఆపై పదవులు పోతాయన్న భయంతో నాటకాలు ఎందుకని ప్రశ్నించారు. అతి తెలివితో కోర్టును మోసం చేద్దాం అనుకున్నా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు.

చోటాభాయ్.. బడేభాయ్ బండారాన్ని బయటపెట్టాలి

ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగలను జైల్లో పెట్టేందుకు ఎవరు అడ్డుపడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. దమ్ముంటే చోటేభాయ్.. బడాభాయ్ బండారాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి బీజేపీ సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్‌ను జైల్లో పెట్టేవాళ్లమన్న బండి వ్యాఖ్యలపై ఆయన ఎక్స్‌వేదికగా స్పందించారు. బడేభాయ్.. చోటేభాయ్ బండారం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఓటు నోటు కేసులో అన్ని అధారాలతో అడ్డంగా దొరికిన దొంగకు బడేభాయ్ ఏవిధంగా సహకరిస్తున్నది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిన చోటేభాయ్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఎవరు ఎవరిని కాపాడుతున్నారో అందరికీ తెలుసని పేర్కొన్నారు.

గురుకులాలపై చిన్నచూపెందుకు?

గురుకులాలపై చిన్నచూపు ఎందుకని కాంగ్రెస్ సర్కారును కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటో తారీఖునే జీతాలు చెల్లిస్తామని అబద్ధాలు ప్రచారం చేసి సమయానికి జీతాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు గడిచేదెలా అని ప్రశ్నించారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యానికి రక్షణలేదని, వారి ప్రాణాలకు భరోసా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వక వారి కుటుంబాలను రోడ్డున పడేస్తారా? అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఒక్కరోజూ విద్యా వ్యవస్థపై సమీక్ష లేదని విమర్శించారు. విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న తంగలపల్లి గిరిజన గురుకుల పీఈటీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ నీతిమాలిన చర్యలను ధైర్యంగా ఎండగట్టిన విద్యార్థులకు తాము అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

డ్రామాల కాంగ్రెస్

డ్రామాల కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయిందని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలో మూడుసార్లు పాల ధర పెంచిదని, హిమాచల్ ప్రభుత్వం ఏకంగా గంజాయిని అమ్మడానికి పర్మిషన్ కావాలని అర్జీ పెట్టుకున్నదని, ఇక మన రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నీ అమలు చేస్తామని డ్రామాలు ఆడి చివరికి ఏం చేస్తున్నదో ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ పాలనలో సాగుకు కౌంట్‌డౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రాగానే వ్యవసాయానికి కౌంట్‌డౌన్ షురూ అయిందని కేటీఆర్ విమర్శించారు. పదేండ్లు పచ్చగా ఉన్న తెలంగాణలో వ్యవసాయ చిచ్చుమొదలైందని విమర్శించారు. వ్యవసాయ విప్లవం సాధించిన తెలంగాణలో సాగువిస్తీర్ణం తగ్గడం కౌంట్‌డౌన్‌కు తొలి ప్రమాద హెచ్చరిక అని ఆవేదన వ్యక్తం చేశారు. 'పంటలసాగులో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి అనతికాలంలోనే ఎదిగామని ఆనందపడ్డాం. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ రైతన్న దేశం కడుపు నింపే ఎత్తుకు ఎదిగాడని గర్వపడ్డాం. ఆర్థికంగా చితికిపోయిన అన్నదాతల బతుకులు వ్యవసాయ విప్లవంతో బాగుపడ్డాయని సంబురపడ్డాం. కానీ, కాంగ్రెస్ రాగానే వ్యవసాయానికి కౌంట్ డౌన్ షురూ అయింది' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఫార్మాసిటీ ఉన్నట్టా? లేనట్టా?

- ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వండి
- కొనసాగించకపోతే భూములు రైతులకిచ్చేయాలి
- లేకపోతే బీఆర్‌ఎస్ పోరాటమే: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం కొనసాగిస్తుందో? లేదో? స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు కోరిన నేపథ్యాన్ని గుర్తుచేస్తూ.. విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మారంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో 9.7 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేలా ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే ఫార్మాసూటికల్స్ ఉత్పత్తుల్లో దేశంలోనే తెలంగాణ 40 శాతం వాటా కలిగి ఉన్నదని, వెయ్యికి పైగా లైఫ్‌సెన్సెస్ కంపెనీలకు అడ్డాగా మారిందని.. ఏటా 80 బిలియన్ డాలర్ల ఉత్పత్తులను తయారుచేస్తున్నదని వివరించారు. ఇలాంటి కీలకమైన రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే రాష్ట్రానికి ఆదాయం పెరగటంతో పాటు మన యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. 5 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి అందించవచ్చన్న భావనతో ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్టు వెల్లడించారు. దీనికోసం భూ సేకరణ కూడా పూర్తిచేశామని గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెద్దఎత్తున మేలు చేసే ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌పై గందరగోళం నెలకొన్నదని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. హఠాత్తుగా ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించటంతో ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందాయని తెలిపారు. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత, బతుకులు బాగుపడుతాయని భూములు ఇచ్చిన రైతుల్లో గందరగోళం నెలకొన్నదని వెల్లడించారు. ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడతామని ప్రభుత్వం చెప్పుండటం రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తే గత ప్లాన్ ప్రకారం గానీ, మరింత విస్తరించేలా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మొండిపట్టుదలకు పోయి రాజకీయాల కోసం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీయవద్దని సూచించారు.

రద్దు చేస్తే రైతులకు భూములివ్వాలి

ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తే భూములు ఇచ్చిన రైతులకు వాటిని వెంటనే అప్పగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇతర అవసరాలకు వాడుతామంటే రైతులతో పాటు బీఆర్‌ఎస్ సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేలా ఉండాలని స్పష్టంచేశారు. ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని భావిస్తే లైఫ్‌సెన్సెస్‌కు రాష్ట్రాన్ని కేరాఫ్ అడ్రస్‌గా మార్చే అవకాశాన్ని కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలు, అనిశ్చితి, తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్ర పురోగతి దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా ఉండాలని ఆకాంక్షించారు.

భువనగిరిలో జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

బీఆర్‌ఎస్ నేత జిట్టాకు ఘన నివాళి

- సంతాప సభకు హర్యానా గవర్నర్ దత్తాత్రేయ హాజరు
- పాల్గొన్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆయన దశ దినకర్మ, సంతాప సభను భువనగిరి పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సంతాప సభకు హాజరై బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రసమయి బాలకిషన్, బూడిద భిక్షమయ్యగౌడ్, నాయకులు గొంగిడి మహేందర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డిని పరామర్శిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, గణేశ్‌గుప్తా ఇతర నాయకులు

నాగంకు కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుంటున్న నాగం జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, బాల్క సుమన్, కోరుకంటి చందర్, గణేశ్‌గుప్తా తదితరులు ఉన్నారు.

వైకల్యాన్ని జయించి.. విధుల్లో ఓడి!

- ఇదీ గురుకులాల్లోని దివ్యాంగ టీచర్ల ఆవేదన
- పనివేళల ఫలితంగా తీవ్ర ఇబ్బందులు
- సాధారణ ఉద్యోగుల తరహాలోనే విధులు
- అమలుకాని 2016 దివ్యాంగుల చట్టం
- ప్రభుత్వం ఉత్తర్వులివ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : శారీరక వైకల్యాన్ని జయించి కష్టపడి ఉద్యోగాలను సాధించారు. కానీ గురుకుల టైంటేబుల్ ముందు ఓడి అవస్థలను ఎదుర్కొంటున్నారు. ఫలితంగా ఉద్యోగాలను చేయలేక ఇంటిబాట పట్టే పరిస్థితులు నెలకొన్నాయి. ఇదీ రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సాధారణ గురుకులాల్లోని దివ్యాంగ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దుస్థితి.

1200 మందికిపైగా ఉద్యోగులు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేటగిరీల్లో కలిపి దాదాపు 1022 గురుకులాలు ఉన్నాయి. ఆయా గురుకులాల్లో టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్‌తోపాటు ఇతర కేడర్లలో 8300లకు పైగా పోస్టుల భర్తీ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్పించిన 4శాతం రిజర్వేషన్ ఫలితంగా దాదాపు 760మంది దివ్యాంగులు ఉద్యోగాలను సాధించారు. వీరేకాకుండా గతంలో నియామకమైన వారిని కలిపితే దాదాపు 1200 మందికిపైగా దివ్యాంగులు గురుకులాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.

నైట్‌డ్యూటీలతో అవస్థలు

గురుకులాల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులు పనివేళలతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఒకానొక దశలో విధులు నిర్వహించలేక ఉద్యోగాన్ని వదులుకునే పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా గురుకులాల్లో సరైన వసతులు లేవు. కొత్తగా రిక్రూట్ అయిన అనేకమంది దివ్యాంగులకు దూరప్రాంతాల్లో అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. వీరంతా పనిచేసే ప్రాంతాల్లో ఉండలేక, నిత్యం రాకపోకలు సాగించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. అదీగాక ఇటీవలనే ప్రభుత్వం కామన్ టైం టేబుల్‌ను నిర్ణయించింది. ఉదయం 8గంటలకే గురుకులాలకు చేరుకుని రాత్రి 9గంటల వరకు ఉండాలి. గురుకులాల పనివేళల్లో గర్భిణులకు మినహాయింపులు ఉన్నాయి. కానీ దివ్యాంగ ఉద్యోగులకు లేవని వాపోతున్నారు. నిర్ణీత పనివేళలను కచ్చితంగా పాటించాల్సిందేనని గురుకుల ప్రిన్సిపాళ్లు ఒత్తిడి తెస్తున్నారని, తమను సాధారణ ఉద్యోగులుగానే పరిగణిస్తున్నారని కన్నీటిపర్యంతమవుతున్నారు.

2016 చట్టం ఏం చెబుతున్నది

దివ్యాంగుల హక్కుల రక్షణ చట్టం 2016 ప్రకారం దివ్యాంగ ఉద్యోగులకు సులభతరంగా విధులను నిర్వర్తించుకునే పరిస్థితులను కల్పించాలని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు స్పష్టం చేసింది. చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం దివ్యాంగులపై ఎటువంటి వివక్షనూ చూపవద్దని, సంస్థలో విధించిన షరతులు, పనిస్వభావాన్ని బట్టి అందులో దివ్యాంగ ఉద్యోగులు పాల్గొనడాన్ని ఈ సెక్షన్ కింద మినహాయించవచ్చని తెలిపింది. సెక్షన్ 20 (2) ప్రతి ప్రభుత్వ వ్యవస్థ, సంస్థ వైకల్యం గల ఉద్యోగులకు వసతిని, భౌతిక అడ్డంకులులేని సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలని నిర్దేశించింది. ఆయా సెక్షన్లను అనుసరించి గురుకుల పనివేళలల్లో తమకు సడలింపులివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పనివేళలు సడలించాలి

దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగుల బాధ్యత ఆయా ప్రభుత్వ సంస్థలదే. ప్రభుత్వమే పనిచేసే చోట వసతిని కల్పించి, పనివేళల్లో మినహాయింపులను ఇవ్వాలి. షెడ్యూల్‌కు గంట తరువాత వచ్చేలా, ఒక గంట ముందుగానే వెళ్లేందుకు అనుమతివ్వాలి. బీహెచ్‌ఈఎల్ వంటి సంస్థలు ఇలాంటి మినహాయింపులను కల్పిస్తున్నాయి. గురుకులాల్లో పనిచేసే దివ్యాంగులందరికీ పనివేళల్లో సడలింపువ్వాలి.

- నర్రా నాగేశ్వర్‌రావు, దివ్యాంగుల సలహాదారుల బోర్డు మెంబర్

ఇంటర్‌లోపే 25 శాతం డ్రాప్

- పది పాసైనోళ్లంతా ఇంటర్‌కు వెళ్లట్లే
- వీరిలో బాలుర సంఖ్యనే అధికం

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో పదో తరగతి పాసైనోళ్లలో కొందరు అంతటితోనే చదువులకు గుడ్‌బై చెప్పేస్తున్నారు. ఇంటర్‌లోపే 25శాతం మంది విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతున్నట్టు విద్యాశాఖ తేల్చింది. రాష్ట్రంలో ఏటా 5 లక్షల మంది పదో తరగతి పాసవుతున్నారు. వీరిలో 25 శాతం అంటే దాదాపు లక్షకు పైగా ఇంటర్‌తోనే ఆపేస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

రాష్ట్రంలో 3,287 జూనియర్ కాలేజీలు..

ప్రభుత్వ, ప్రైవేట్ కలిపితే 3,287 జూనియర్ కాలేజీలున్నాయి. వీటిలో ప్రైవేట్ కాలేజీలు 1,482 కాగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, గురుకులాలు, కేజీబీవీలు, మాడల్ స్కూళ్లు కలిపి 1,805 కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. ఇటీవల 25 వరకు కొత్త కాలేజీలు మంజూరయ్యాయి. వీటిలో గత బీఆర్‌ఎస్ సర్కారు అప్‌గ్రేడ్ చేసినవి, మంజూరుచేసిన గురుకులాలు, కాలేజీలే అధికంగా ఉన్నాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 9, 10 తరగతుల్లో 94 శాతంగా ఉండగా, ఇంటర్‌కు వచ్చేసరికి 76% ఉంది.

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.
WALK –IN-INTERVIEW
Notification No. CITD/Sep/24 Date: 06th September, 2024
CITD intends to deploy eligible candidates for Technical support for machining works in at client location Hyderabad, for the following activity which are purely on consolidate payment and on contractual basis initially for a period of 1 year.
1. MACHINE OPERATORS:
Essential Qualification:- ITI (with 1 year Apprentice Training or Minimum 1 year Experience) / Diploma.
Age Limit:- 18 years to 35 years.
Date of Interview:- 21st September 2024
Candidates fulfilling the eligibility criteria may step-in for walk-in interview on the date mentioned with **latest Resume with photo, original documents & one set self-attested photocopies of all educational, experience certificates.**
Registration Time: 09:30 A.M. - 02:00 P.M.
Note.: Applicants will not be entertained after 02:00 P.M.
Sd/-
PRINCIPAL DIRECTOR

జీవో 33 రద్దు చేయాల్సిందే

- మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి బీఆర్‌ఎస్వీ పిలుపు
- అడ్డుకున్న పోలీసులు.. తోపులాట
- జీవో 33 రద్దు చేయాలని నినాదాలు
- మెడికల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి
- మంత్రి దామోదర రాజీనామా చేయాలి: బీఆర్‌ఎస్వీ

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): వైద్య విద్యలో స్థానికతను నిర్ణయించడానికి తీసుకొచ్చిన జీవో 33ని ఉపసంహరించి, వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించాలన్న డిమాండ్‌తో బీఆర్‌ఎస్వీ (భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) ఆదివారం చేపట్టిన మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో తొలుత తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మంత్రుల నివాస ప్రాంగణానికి వెళ్లకుండా బీఆర్‌ఎస్వీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. బీఆర్‌ఎస్వీ నేతలు మంత్రుల నివాస సముదాయం లోపలికి చొచ్చుకెళ్లడానికి ప్రయత్నించారు. ప్రభుత్వానికి, సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. మరికొందరు బీఆర్‌ఎస్వీ నేతలు బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణం ఎదుట బైఠాయించారు. ప్రధాన గేటు ఎక్కి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నివాస ప్రాంగణంలోకి లోపలికి వెళ్తున్న వాహనాలను అడ్డుకున్నారు. వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 33 జీవోను వెంటనే రద్దు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడిలో పాల్గొన్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

ప్రభుత్వ ఉదాసీనతతో విద్యార్థులకు నష్టం

రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత వల్ల కొన్ని ప్రైవేటు కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీ హోదా రావడంతో 50% కన్వీనర్ కోట సీట్లను రాష్ట్ర విద్యార్థులు నష్టపోతున్నారని గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను వైద్య విద్యకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆ కుట్రలో భాగంగానే రాష్ట్రప్రభుత్వం జీవో 33 కొనసాగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించిందని ఆరోపించారు. తెలంగాణలో పుట్టిన వారు ఇతర రాష్ట్రాల్లో చదివితే స్థానికత వర్తించకుండా జీవో నం. 33 ద్వారా కన్వీనర్ కోట సీటు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీని ద్వారా ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు లబ్ధి చేకూర్చే కుట్ర దాగి ఉన్నదని ధ్వజమెత్తారు. వెంటనే వైద్యవిద్య కౌన్సిలింగ్ నిర్వహించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థులకు నష్టం చేసే నిర్ణయాలు తీసుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు దానిని దారుణంగా నీరుగారుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కడారి స్వామియాదవ్, పడాల సతీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్, వెంకటేశ్‌గౌడ్, గోపాగాని రఘురాం, రమణ్, షఫీ, జంగయ్య, ప్రశాంత్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గంటలో మద్య నిషేధాన్ని రద్దు చేస్తా

- ప్రశాంత్ కిశోర్ ఎన్నికల హామీ

పాట్నా, సెప్టెంబర్ 15: బీహార్‌లో అధికారంలోకి వస్తే వెంటనే మద్య నిషేధాన్ని రద్దు చేస్తానని జన్ సురాజ్ అధినేత ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఆదివారం ఆయన ఏఎన్‌ఐ వార్త సంస్థతో మాట్లాడుతూ 'అక్టోబర్ 2 కోసం ప్రత్యేకంగా సిద్ధమయ్యే అవసరం లేదు. మా ప్రభుత్వం ఏర్పడితే గంటలో మద్య నిషేధాన్ని రద్దు చేస్తాం' అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న మద్య నిషేధం అత్యంత నకిలీదని తెలిపారు.

ఇప్పుడే ఎస్సైని దించొస్తా!

బైక్‌తో ఉడాయించిన నకిలీ పోలీసు

- పోలీస్ యూనిఫాంతో మోసం
- కరీంనగర్‌లోని శాస్త్రీరోడ్‌లో ఘటన

కరీంనగర్ రాంనగర్, సెప్టెంబర్ 15: కానిస్టేబుల్ తరహా దుస్తులు ధరించిన ఓ వ్యక్తి రోడ్డుపై విధులు నిర్వర్తిస్తున్నట్టు నటించాడు. అటుగా బైక్‌పై వచ్చిన ఓ యువకుడిని ఆపి ఎస్సైని దించొస్తానని బైక్‌తో సహా ఉడాయించాడు. ఈ ఘటన ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాస్త్రీరోడ్‌లో జరిగింది. నగరంలోని ఫతేపురాకు చెందిన బొజ్జ శివం తన బుల్లెట్ వాహనంపై శాస్త్రీరోడ్డుపై వస్తుండగా.. అక్కడే కానిస్టేబుల్ తరహా దుస్తుల్లో విధి నిర్వహణలో ఉన్నట్టుగా నటించిన వ్యక్తి తనను ఆపాడు. సమీపంలో తమ ట్రాఫిక్ ఎస్సై విధులు నిర్వర్తిస్తున్నారని, ఆయనను దించొస్తానని, బైక్ ఇవ్వాలని అడిగాడు. పోలీస్ యూనిఫాంలో ఉండటంతో ఆ వ్యక్తిని నమ్మిన శివం తన బుల్లెట్ వాహనాన్ని ఇచ్చాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి హుటాహుటిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వివరాలు చెప్పాడు. దీనిపై ట్రాఫిక్ పోలీసులు తమ కానిస్టేబుల్ ఎవరూ అక్కడ విధినిర్వహణలో లేరని చెప్పడంతో వెంటనే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీస్ యూనిఫాంలో వచ్చిన వ్యక్తి తన బైక్ ఎత్తుకెళ్లాడని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సీఐ సరిలాల్ తెలిపారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్
వేగవంతమైన రైలు అనుసంధానం దిశగా మరో ముందడుగు

రైలు నెం. 20101/20102
నాగ్‌పూర్ – సికింద్రాబాద్ – నాగ్‌పూర్
వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్

రైలు నెం. 20101 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్	↓	స్టేషన్లు	↑	రైలు నెం. 20102 సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్
05.00	Dep.	నాగ్‌పూర్	Arr.	20.20
05.43 / 05.45	A / D	సేవాగ్రామ్	A / D	19.03 /19.05
07.03 / 07.05	A / D	చంద్రపూర్	A / D	17.33 /17.35
07.20 / 07.25	A / D	బల్హర్షా	A / D	17.25 /17.30
09.08 / 09.10	A / D	రామగుండం	A / D	15.23 /15.25
10.04 / 10.06	A / D	కాజీపేట్	A / D	14.28 /14.30
12.15	Arr.	సికింద్రాబాద్	Dep.	13.00

నాగ్‌పూర్ మరియు సికింద్రాబాద్ మధ్య రోజువారీ సేవలు 19.09.2024 నుండి
కోచ్‌ల కూర్పు: 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ & 18 ఛైర్ కార్
వారానికి 6 రోజులు నడుస్తుంది (మంగళవారం మినహా)

ప్రయోజనాలు
- మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య నడిచే తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్
- వాణిజ్య వ్యాపార వర్గాలు, ఐ టి నిపుణులు, విద్యార్థులు మరియు రోజువారి ప్రయాణికులకు అత్యంత ఉపయోగకరం
- మహారాష్ట్ర, తెలంగాణ ప్రజల మధ్య సంబంధ బాంధవ్యాలు బలోపేతం
- నాగ్‌పూర్ మరియు సికింద్రాబాద్ మధ్య పెరిగిన ప్రయాణ అవకాశాలు

A1182PUB0918
దక్షిణ మధ్య రైల్వే
www.scr.indianrailways.gov.in | South Central Railway-S.C.R | @SCRailwayIndia | scrailwayindia | @scrailwayindia | SouthCentralRailway